## ముగిసిన మాజీ సీఎం జగన్ పర్యటన

పులివెందుల, ఫిబ్రవరి 26 , ప్రభాతవార్త :



మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందుల లో మూడు రోజుల పర్యటన ముగిసింది. పులివెందులలో మూడు రోజులపాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఆయన నెల్లూరుకు బయలుదేరారు. ఈ సందర్భంగా మూడవ రోజు పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం వద్ద పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు వీడ్కోలు పలికారు. జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలపై చర్చించారు. స్థానిక ప్రజలతో కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్న జగన్, ప్రభుత్వ విధానాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ అంశాలపై పార్టీ శ్రేణులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. అనంతరం భాకరపురంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకొని నెల్లూరు బయలుదేరి వెళ్లారు.


# కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 27 ఫిబ్రవరి 2026


## ఆలయాల అభివృద్ధికి అదనపు నిధులు కోరిన మంత్రి



రాయచోటి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో ఉన్న ఆలయాల అభివృద్ధికి అదనపునిధులు మంజూరు చేయమని అడిగినట్లు మంత్రి మండిపల్లి తెలియజేశారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ : టెంపుల్స్ డెవలప్‌మెంట్ ఫండ్, CGF గ్రాంట్లు, దూపా దీపం, శ్రీవాణి వంటి పథకాల కింద ఇప్పటికే రూ.17 కోట్ల రూపాయలు విడుదలైనట్లు, మరో రూ.20 కోట్ల రూపాయలు ఆమోదించదగిన దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు మంత్రి వివరించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలకు త్వరితగతిన ఆమోదం ఇవ్వాలని, ఆలయాల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలకు అవసరమైన నిధులు విడుదల చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలియజేశారు.

### అన్నమయ్య ప్రాజెక్టుకు వరద

# లెక్కతేలినట్లే

- అన్నమయ్య ప్రాజెక్టు నీటి విడుదల సామర్థ్యంపై క్లారిటీ
- 4.11 లక్షల క్యూసెక్కులుగా చెన్నై ఐఐటి నివేదిక
- హైడ్రాలజీ అధికారుల పరిశీలనలో తుది ఆకృతి



రాజంపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి కీలక పురోగతి లభించింది. 2021లో అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్ డ్యాం కొట్టుకుపోయిన తర్వాత అధ్యయనం కోసం రాష్ట్రప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సులతో జల వనరుల శాఖ అధికారులు చెన్నై ఐఐటి నిపుణుల సలహా సహాయం తీసుకున్నారు. ప్రాజెక్టు నుంచి ఫ్లడ్ డిశ్చార్జ్ ఎంత అనేది కీలకంగా మారింది. కేంద్ర జల సంఘం( సి డబ్ల్యూ సి) నుంచి ఏడాదికి ముందే జల వనరుల శాఖకు నీటి విడుదల సామర్థ్యం పై పీఎంఎఫ్ (ప్రాబబుల్ మాక్సిమం ఫ్లడ్) 8.20 లక్షల క్యూసెక్కులని నివేదిక వచ్చింది. దీనిపై నిపుణుపు కమిటీ కూడా ప్రాజెక్టు నుంచి ఇంత ఫ్లడ్ డిశ్చార్జ్ ఉంటుందా అన్న అనుమానం వ్యక్తం చేసింది. ప్రాజెక్టు పునర్నిర్మాణం కొలిక్కి రావాలంటే నీటి విడుదల సామర్థ్యం ఎంత అనేది తేలాల్సి ఉంది. దీంతో చెన్నై ఐఐటి సహకారం తీసుకున్నారు. భారత వాతావరణ శాఖ గణాంకాలు ఐఐటి పరిశీలించింది. 20 ఏళ్లలో ప్రాజెక్టుకు వచ్చిన వరదను విశ్లేషించారు. ఫ్లడ్ డిశ్చార్జి సామర్థ్యం 4.11 లక్షల క్యూసెక్కులుగా స్పష్టం చేసింది. ఇప్పటికే రెండు మూడు సార్లు నిపుణులబికమిటీకి నేతృత్వం వహిస్తున్న రమేష్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారుడు వెంకటేశ్వర్లు, జలవనరుల శాఖ హైడ్రాలజీ విభాగం అధికారులు, రాష్ట్ర ఇంజనీరింగ్ నిపుణుల కమిటీ సమావేశమైంది. 2021 వరదల్లో ప్రాజెక్టుకు వచ్చిన వరద నీటి లెక్కల పై స్పష్టత లేకపోవడంతో మరోసారి చెక్ చేయాలని రాష్ట్ర నీటి పారుదల సలహాదారుడు వెంకటేశ్వర్లు అన్నమయ్య ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు .ఈ సమగ్ర సమాచారం కోసం పూణే లోని సి డబ్ల్యూ సి కార్యాలయం నుంచి తీసుకోవాలని సూచించారు. ఎందుకంటే అన్నమయ్య ప్రాజెక్టు డిజైన్ ప్రకారం నీటినిలువ సామర్థ్యం 2.242 టీఎంసీలు కాగా నీటి విడుదల సామర్థ్యం 1.80 లక్షల క్యూసెక్కులు మాత్రమే. దీనిపై పూణేలోని సి డబ్ల్యూ సి కార్యాలయం అధికారుల నుంచి సమగ్ర సమాచారం కోసం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు వెళ్లి రావాల్సి ఉంది. ఈ రిపోర్టు కూడా వచ్చినట్లయితే ఇప్పటికే ప్రాజెక్టు పునర్నిర్మానంపై హైడ్రాలజీ పరిశీలనలో ఉన్న డిజైన్లు ,చెన్నై ఐఐటి నివేదిక పరిశీల తర్వాత తుది ఆకృతులు ఏ విధానంలో ప్రాజెక్టును నిర్మించాలని విషయం స్పష్టత వస్తుంది .ఇటీవలే జల వనరుల శాఖ హైడ్రాలజీ చీఫ్ ఇంజనీర్ విజయ్ భాస్కర్ ను ప్రభుత్వం బదిలీ చేసింది .ఆయన నేతృత్వం లోనే పలు ఆకృతులు సిద్ధమయ్యాయి .ఆయన స్థానంలో ప్రభుత్వం హైడ్రాలజీ చీఫ్ ఇంజనీర్గా తిరుమల రావును నియమించింది. కొత్త సిఇ బాధ్యతలు స్వీకరించిన తర్వాత పునర్ నిర్మాణం పై నిప్పుల కమిటీకి నేతృత్వం వహిస్తున్న రమేష్ కుమార్, రాష్ట్ర జలముల శాఖ సలహాదారుడు వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ చీఫ్ సమావేశమై ప్రభుత్వానికి నివేదిక పంపే అవకాశం ఉంది ఆ తర్వాతనే ప్రాజెక్టు పనులు చేపడానికి గ్రీన్ సిగ్నల్ లభిస్తుంది.

## హైకోర్టులో ఫారెస్ట్ అధికారులకు షాక్

### హైకోర్టుకి రావాలని ఆదేశం




మదనపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

బోయకొండ రిజర్వు ఫారెస్ట్ సరిహద్దు వివాదంలో ఫారెస్ట్ అధికారుల వైఖరిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు నిర్వహించిన జాయింట్ సర్వే నివేదికలోని కీలక భాగాలను ఉద్దేశపూర్వకంగా దాచారనే ఆరోపణలపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ, ఇద్దరు ఉన్నతాధికారులను మార్చి 3న కోర్టులో హాజరుకావాలని ఆదేశించారు. బుధవారం జస్టిస్ ఎంఆర్కే చేపట్టిన విచారణలో ఈ విషయం వెలుగుచూసింది. పిటిషనర్ల తరపు న్యాయవాది కవిత గొట్టిపాటి వాదనలు వినిపిస్తూ చిత్తూరు జిల్లా ఫారెస్ట్ అధికారి (డీఎఫ్ఓ) దాఖలు చేసిన ప్రతివాదన (కౌంటర్ అఫిడవిట్)లో మొత్తం 20 పేజీల జాయింట్ సర్వే నివేదికలో కేవలం 4 పేజీలు మాత్రమే జతచేశారని, మిగతా 16 పేజీలు (3 నుంచి 18 వరకు) లేవని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిందని, ఇందుకు కారకుడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీరాములు అని ఆరోపించారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి, కౌంటర్ అఫిడవిట్లోని పేజీలను పరిశీలించిన తర్వాత మొత్తం 20 పేజీల నివేదిక ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోందని, కానీ తెలియని కారణాల వల్ల నాలుగు పేజీలు మాత్రమే అటాచ్ చేయడం అనుమానాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు. దీంతో వాస్తవాలు తెలుసుకునేందుకు చిత్తూరు జిల్లా అప్పటి డీఎఫ్ఓ శ్రీనివాస్, రేంజ్ ఆఫీసర్ శ్రీరాములును మార్చి 3, న ఉదయం 10.30 గంటలకు సంబంధిత పత్రాలతో సహా హైకోర్టులో ప్రత్యక్షంగా హాజరుకావాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి (రెండో ప్రతివాది) కాపీని అందజేయాలని కూడా కోర్టు స్పష్టం చేసింది.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వ్యక్తి సజీవ దహనం

### 33 మందిని రక్షించిన అగ్నిమాపక అధికారులు



సజీవ దహనమైన వెంకట శ్రీనివాస్




మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

రాజంపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

పట్టణంలో బుధవారం అర్ధరాత్రి ఓ లాడ్జిలో జరిగిన ప్రమాదంతో ఓ వ్యక్తి మంటల్లో సజీవ దహనం కాగా 33 మందిని అగ్నిమాపక సిబ్బంది క్షేమంగా రక్షించారు. వివరాల్లోకి వెళితే...రైల్వే స్టేషన్ రోడ్డులోని దీప్ లాడ్జ్‌లో రాత్రి 1:15 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. దీంతో రిసెప్షన్ వద్ద ఉన్న విద్యుత్ వైర్లలో మంటలు లేచాయి. మంటలు చూసి సిబ్బంది భయపడి బయటికి వచ్చేసారు. జరిగిన విషయాన్ని అగ్నిమాపదల సిబ్బందికి, లాడ్జి యాజమాన్యానికి తెలియజేశారు. లాడ్జి రూముల్లో ఉంటున్న వారిని అప్రమత్తం చేశారు. మంచి నిద్రలో ఉన్న వారిని లేపి ప్రమాదం విషయం చెప్పడంతో భయభ్రాంతులకు గురయ్యారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగిన సమీపంలోని లాడ్జిలో బెడ్ షీట్లు దిండు కవర్లు ఇతర దుస్తులు ఉండడంతో వాటికి పాకాయి. పెద్ద ఎత్తున మంటలు లేచాయి. లాడ్జి లోకి పొగ వెళ్లడంతో ఉక్కిరి బిక్కిరి అయ్యారు. అప్పటికే అగ్నిమాపక దళ సిబ్బంది రంగంలో దిగి లాడ్జి పడమటి వైపున ఉన్న అద్దాలు పగలగొట్టి 33 మందిని నిచ్చన ద్వారా క్షేమంగా కిందకు దింపారు. ఓ గదిలో ఉన్న ఇద్దరిలో వెంకట శ్రీనివాస్ అనే వ్యక్తి నిచ్చన ద్వారా దిగకుండా రిసెప్షన్ వైపు వచ్చినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో మంటల్లో చిక్కుకొని సజీవ దహనమయ్యాడు. స్థానికంగా కే మార్ట్ లో పని చేస్తున్న వెంకట శ్రీనివాస్‌గా గుర్తించారు. మృతుడు ప్రొద్దుటూరు మండలం కొర్రపాడు చెందిన ముత్యాలపాటి వెంకట శ్రీనివాస్ గా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే రాజంపేట ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే, రాజంపేట అగ్నిమాపక దళ అధికారి రాధా కృష్ణ సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలలో పాల్గొన్నారు. అగ్నిమాపక దళ జిల్లా అధికారి శరత్, స్థానిక అధికారి రాధాకృష్ణతో కలిసి గురువారం పరిశీలించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన లాడ్జిలో ప్రమాదం జరిగినట్లు రాధాకృష్ణ తెలిపారు. రిసెప్షన్ వద్ద ఉన్న ఒక దారి మాత్రమే బయటికి వెళ్లేందుకు దారి అని లాడ్జిలో ఉన్న వారికి తెలుసని, ఉత్తరం వైపున మరో దారి కూడా ఉన్న విషయం వారికి తెలియకపోవడం వల్ల కూడా ఆందోళనకు కారణమన్నారు. ఈ ప్రమాదంలో కాక పరమేష్ (26) వాలకేరి వీరేష్,ఉయ్యాల లవన్ కుమార్ (25),కుమ్మర రాము (27) లు పొగ వ్యాపించడంతో స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. మరో వ్యక్తి నిచ్చెనతో దింపుతుండగా జారిపడి గాయాలయ్యాయి. వీరిని చికిత్స కోసం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రాజంపేట అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పాలలో కల్తీపై వెటర్నరీ ఎడి ఆకస్మిక తనిఖీలు

### అనుమానం వస్తే సాధారణ పరీక్షలు చేయాలి

### అసిస్టెంట్ డైరెక్టర్ భార్గవతి



రాజంపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

కల్తీ పాలతోరాజమండ్రి ప్రాంతంలో మరణాలు సంభవించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు రాజంపేట అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భార్గవతి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పాలు విక్రయించే వారు, సేకరించి అమ్మే వారి వద్దకు వెళ్లి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలు కల్తీ జరిగాయని ఏమాత్రం అనుమానం వచ్చినా సాధారణ పరీక్షల ద్వారా కూడా తెలుసుకోవచ్చని ఆమె తెలిపారు. పిండి (స్టార్చ్) పరీక్ష విధానంలో పాలను మరిగించి చల్లారనివ్వాలి. తరువాత 2-3 చుక్కల అయోడిన్ ద్రావణం వేయాలి. నీలం రంగు వస్తే పిండి కల్తీ ఉందని చెప్పారు. రంగు మార్పు లేకపోతే పాలు సురక్షితం అన్నారు. డిటర్జెంట్ పరీక్ష విధానంలో పాలను సీసా లేదా గ్లాస్‌లో బాగా కలపాలి. అధికంగా నురుగు లేదా ఏర్పడితే డిటర్జెంట్ కల్తీ ఉందని తెలిపారు. నురుగు లేకపోతే లేదా తక్కువగా ఉంటే పాలు సురక్షితం అన్నారు. యూరియా పరీక్ష విధానంలోపాలలో సోయాబీన్ పొడి లేదా కందిపప్పు పొడి వేసి బాగా కదపాలి. పసుపు రంగు వస్తే యూరియా కల్తీ ఉందని పేర్కొన్నారు. రంగు మార్పు లేకపోతే పాలు సురక్షితం అన్నారు. సింథటిక్ పాలు పరీక్ష విధానంలో పాలను ఒక చుక్క వేళ్ల మధ్య రుద్దాలి. సబ్బు లాంటి లేదా జారే భావం ఉంటే సింథటిక్ పాలు అన్నారు. సాధారణ మృదుత్వం ఉంటే సహజ పాలుగా భావించాలన్నారు. చక్కెర పరీక్ష విధానంలో పాలలో హైడ్రోక్లోరిక్ ఆమ్లం, రిసోర్సినాల్ కలపాలి. ఎరుపు రంగు వస్తే చక్కెర కల్తీ ఉందని పేర్కొన్నారు కల్తీ పాలు వల్ల కడుపు సంబంధిత వ్యాధులు, మూత్రపిండాలు, కాలేయానికి నష్టం ఏడి స్పష్టం చేశారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులకు తీవ్రమైన ప్రమాదమని ఆమె హెచ్చరించారు. లైసెన్స్ ఉన్న విక్రేతల నుంచే పాలు కొనాలని సూచించారు.

## వైభవంగా మఠాధిపతి పట్టాభిషేకం..

బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన మహా గురువు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో వైభవంగా మఠాధిపతి శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి పట్టాభిషేకం కన్నుల పండుగ సాగినది. ఉదయం నుండి వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిమంది భక్తులు పుర ప్రజల బంధువులు స్నేహితుల మధ్యన మఠాధిపతి తల మీద కిరీటంతో సింహాసనం అసీనులు అయి భక్తులకు కనువిందు కలిగించారు. భక్తులు మఠాధిపతి శ్రీ వీర దర్మజవెంకటాద్రి స్వామి దర్శించుకున్నారు. మఠాధిపతి పట్టాభిషేకానికి ఈశ్వరి దేవి మఠం పీఠాధిపతి శ్రీశివకుమార్ స్వామి, వివిధ మఠాల నుంచి వచ్చిన కృష్ణమాచారి స్వామి, శివ స్వామి, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, మాజీ మంత్రి డిఎల్ రవీంద్రా రెడ్డి, తెలంగాణ మాజీ శాసనసభ సభాపతి మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డి, తెలంగాణ అసిస్టెంట్ కమిషనర్ కిరణ్ కుమార్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి నరెడ్డి తులసిరెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి, వారు మఠాధిపతికి సన్మానం చేసి మంచి పరిపాలన అందించి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. వచ్చిన వారికి మఠాధిపతి తమ్ముడు దత్తాత్రేయ స్వామి, బావమరిది పి పి ఎన్ ప్రసాద్ కేరళ వాయిద్యములతో స్వాగతం పలికారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి అన్నదానమును, మజ్జిగ వాటర్ వాటర్ బాటిల్ ను మేనేజర్ ఈశ్వరయ్య చారి ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయుల సంఘటన జరగకుండా మైదుకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ గట్టి బందోబస్తు నిర్వహించారు.



# ఆపరేషన్ వజ్రప్రహార్

### అన్నమయ్య జిల్లాలో డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం.. రూ. 20.70 లక్షల విలువైన కూల్‌లిప్ స్వాధీనం





మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త.

రాష్ట్రవ్యాప్త డ్రగ్ నిర్మూలన స్పెషల్ డ్రైవ్ ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా అన్నమయ్య జిల్లా పోలీసులు డ్రగ్స్ నిర్మూలనకు నడుం బిగించారు. యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తున్న మత్తు పదార్థాల అక్రమ రవాణాపై జిల్లా ఎస్పి ధీరజ్ కునిబిల్లి ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం చేశారు. గురువారం మదనపల్లె డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల నెట్‌వర్క్‌ను ఛేదించే క్రమంలో చౌడేపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడులు విజయవంతమయ్యాయన్నారు. రూ. 20. 70 లక్షల విలువైన నిషేధిత కూల్‌లిప్ పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి సరఫరా వెనుక ఉన్న ప్రధాన వ్యక్తులను గుర్తించే పనిలో ఉన్నామన్నారు. అదనపు ఎస్పీ యం. వెంకటాద్రి పర్యవేక్షణలో మదనపల్లె టౌన్‌లోని నీరుగట్టువారిపల్లి, కాట్లాటపల్లి రోడ్డు, రామిరెడ్డి లేఅవుట్ ప్రాంతాల్లో 150 మంది పోలీసులతో భారీ నాకాబందీ నిర్వహించామన్నారు. డాగ్ స్క్వాడ్ తో ప్రతి ఇంటిని, అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేయటం జరిగిందన్నారు. ఈ తనిఖీలు సరైన పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. చిన్న దుకాణాల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. గంజాయి, సింథటిక్ డ్రగ్స్ లేదా నిషేధిత పొగాకు ఉత్పత్తుల సరఫరాలో ఎంతటి వారు ఉన్నా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యాసంస్థల సమీపంలో నిఘా పెంచామని, నిబంధనలు అతిక్రమిస్తే పీడీ యాక్ట్ ప్రయోగించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. జిల్లాలో మత్తు పదార్థాల విక్రయాలు, అక్రమ రవాణా గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ భారీ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన చౌడేపల్లి, మదనపల్లె పోలీసు సిబ్బందిని, ఈగల్ టీం సీఐ, వారి బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



### ప్రారంభమైన లక్ష్మిపాళెం

# ఆలయ బ్రహ్మోత్సవాలు

బద్వేలు అర్బన్ ,ఫిబ్రవరి26, ప్రభాతవార్త :

బద్వేలు మండల పరిధిలో అనంతరాజపురం వెలసి ఉన్న లక్ష్మిపాళెం ఆలయ బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటిరోజు అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా భగవద్గీత విజ్ఞపణం, భగవద్గీత వాసుదేవ పుణ్యాహవచనం, రక్షా బంధనం, అంకురార్పణం, ద్వాజకుంభరాధనం, శోభాయాత్ర, వాస్తు, సుదర్శన, సుప్రభాత సేవ, ప్రభాతపారాయణం, అగ్ని ప్రతిష్ట, రథ ప్రధాన హోమం, రథ పరివార హోమం, రథసంసా ్కరం, తదితర పూజా కా ర్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మొగ దలై భరద్వాజ్, చైర్మన్ చాటకొండు సత్య సంజీవ్‌కుమార్, ఈవో రామలిం గారెడ్డిలు పాల్గొన్నారు. అలాగే శుక్రవారం ఉదయం 11 గంటలకు ధ్వరాజోహ నం, పగలు ఉత్సవం, రాత్రి 7 గంటలకు శేష వాహనం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో శ్రీనివా సన్ గురూజీ, రాజా గోపాల ఆచార్య, యాతిరజ భట్టాచార్య, రాఘవాచార్య, రమేష్‌భట్టాచార్య, జనార్ధన్ భట్టాచార్య, రంగనాథ భట్టాచార్య, కేశవ భట్టా చార్య స్వామి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామస్థాయిలో ప్రణాళికల తయారీ : ఏపీడి

సంబేపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఉపాధి హామీలో వికసిత్ భారత్ ఆటవిక మిషన్ అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని దీనిని ప్రజలలోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉపాధి హామీ ఏపీ డి మధుబాబు తెలిపారు. గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవనంలో ఉపాధి హామీ సిబ్బందికి కొత్త చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిజిరామ్‌జి గ్రామీణ కుటుంబాల కోసం ప్రభుత్వం ఒక కొత్త చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. కొత్త చట్టం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ పథకాన్ని వంద రోజుల నుండి 125 రోజులకు పెంచినట్లు తెలియజేశారు ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాలు నిరుద్యోగ భృతి హక్కు కూలీలకు సమయానికి వేతనం చెల్లింపు గ్రామస్థాయిలో ప్రణాళికలు తయారు చేయడం గురించి తెలిపారు. ఇందులో నాలుగు ప్రధాన కేటగిరీలు కలవన్నారు. నీటి భద్రత సంరక్షణ సంబంధించిన పనులు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి పనులు, జీవనోపాధి పెరుగుదల పనులు, వాతావరణ మార్పులు ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదుర్కొనే పనులు కలవన్నారు. వ్యవసాయ పనుల కొరకు రెండు నెలలు సెలవులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం యొక్క ఉపయోగాలను సిబ్బందితో చర్చించారు. హార్టికల్చర్, గోకులాలు, పశువుల తొట్లు పనులు పూర్తయిన వాటికి సకాలంలో డబ్బులు చెల్లించాలన్నారు. పెండింగ్లో ఉన్న పనులపై చర్చించారు. నారాయణ రెడ్డి పల్లి గ్రామంలో కాలువపూడికి తీత పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఉపాధి సిబ్బందితో జరుగుతున్న పనులపై వాకప్ చేశారు. ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వికసిద్ భారత్ ఆఖరి కమిషన్ కొత్త పథకంపై కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రెడ్డి జవహర్,జెయి వెంకటపతి ,టి ఏ మహేష్ ,యఫ్ ఏ రమేష్, తిరుమలేశు ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల శుద్ధ నీటి కొరకు విరాళం

సుండుపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ః



మండల పరిధిలోని గుంతరాచపల్లి జిల్లా పరిషద్ పాఠశాల లలో 9,10 తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులకు రాయవరం పాఠశాల ఉపాధ్యాయ ఎన్. వెంకట సిద్ధయ్య విద్యాసామాగ్రిని అలాగే పాఠశాల త్రాగు నీటి సౌకర్యార్థం శుద్ధ నీటికి 10 వేలు విరాళం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జచంద్ర చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ ఎం జయచంద్ర, దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా సేవలందిస్తున్నారని ఉపాధ్యాయులు అభినందించారు. మండలంలోని అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలకు దాదాపు 50 వేలు విద్యా సామాగ్రిని ఈ విద్యా సంవత్సరం అన్ని పాఠశాలల 9, 10వ తరగతి విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేస్తానని వెంకట సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన ఉద్యమి సభ్యత్వానికి విశేష స్పందన

తంబళ్లపల్లె ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ః



మండలంలో ఉమ్మడి జిల్లాల జనసేన అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ ఇచ్చిన పిలుపుతో మండలంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు, రెన్యువల్ కోసం కార్యకర్తలు చూపిస్తున్న చొరవ హర్షణీయమని మండల జనసేన నాయకుడు గొల్లపల్లి సిద్ధమల్ రెడ్డి తెలిపారు. గత ఆదివారం తంబళ్లపల్లెలో జరిగిన జనసేన పతాకావిష్కరణ కార్యక్రమం విజయవంతం కావడంతో జనసేన నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్తేజం వచ్చినట్లు తెలిపారు. తంబళ్లపల్లె జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ సూచనలతో మండలంలో జనసైనికులు సహకారంతో జనసేన పార్టీ సభ్యత్వం ఊపందుకున్నట్లు తెలిపారు. జనసేన ఉద్యమి సభ్యత్వం మరియు రెన్యువల్ కోసం ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, నామిని ఆధార్, పర్మినెంట్ ఫోన్ నెంబర్, రూ400తో 7022257983 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## కోటకొండ తాళ్ల చంద్రను పరామర్శించిన ఎమ్మెల్యే

తంబళ్లపల్లె ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ః



మండలం కోటకొండ సర్పంచ్ తాళ్ల అరుణ భర్త మాజీ వైకాపా మండల అధ్యక్షుడు తాళ్ల చంద్రశేఖర్‌ను తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి శుక్రవారం పరామర్శించారు. తాళ్ల చంద్రశేఖర్‌కు ఈమధ్య తిరుపతిలో కంటి ఆపరేషన్ చేయించుకున్నారు. ఉదయం ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి కోటకొండ చేరుకొని ఆయన స్వగృహంలో పరామర్శించి ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఎంపీటీసీలు పద్మనాభ రెడ్డి, మహేష్, వైకాపా యువ నేత ఎర్రగుండ్లపల్లి శివారెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు అరెస్టు

వీరపునాయునిపల్లె ఫిబ్రవరి26, ప్రభాతవార్త :

మండలంలోని ఈర్లపల్లి గ్రామ సమీపాన పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు వీయన్ పల్లె ఎస్ఐ బి.కృష్ణయ్య తెలిపారు. వీరి వద్ద నుంచి 5700/ నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

## ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శిగా సికిందర్

రాజంపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :



కడపలో నిర్వహించిన ఏఐటీయూసీ జిల్లా 12వ మహాసభల్లో రాజంపేట మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన ఈ.సికిందర్‌ను జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ నాయకుడిగా ఉద్యమాల్లో పాల్గొన్న సికిందర్, అనంతరం ఏఐటీయూసీ కార్యకర్తగా ఎదిగి, ప్రస్తుతం రాజంపేట పట్టణ కార్యదర్శి, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, హమాలి యూనియన్, ఆశా వర్కర్లు, మిడ్‌డే మీల్స్ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ జిల్లాలో గుర్తింపు పొందారు. జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ఆయనను రాజంపేట ఏరియా ఏఐటీయూసీ యూనియన్ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా సికిందర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన జిల్లా నాయకత్వానికి, సిపిఐ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక హక్కుల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవానికి సన్నద్ధం

కడప, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలకు సంబంధించి, కళాశాలలోని సైన్స్ విభాగాలు సంయుక్తంగా DBTస్టార్ స్కీంలో భాగంగా విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి వివిధ విద్యా మరియు సృజనాత్మక పోటీలను నిర్వహించాయి. జంతుశాస్త్ర విభాగం పోస్టర్ పెయింటింగ్ పోటీని నిర్వహించగా, వృక్షశాస్త్ర విభాగం వ్యాస రచన పోటీని నిర్వహించింది. కంప్యూటర్ సైన్స్ విభాగం వక్తృత్వ పోటీని, రసాయన శాస్త్ర విభాగం మోడల్ ప్రదర్శన పోటీని నిర్వహించింది. వివిధ కళాశాలల నుండి విద్యార్థులు ఈ కార్యక్రమాలలో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ ప్రారంభించారు, ఆయన దైనందిన జీవితంలో శాస్త్రీయ ఆలోచన మరియు పరిశోధన యొక్క ప్రాముఖ్యతను ఎత్తి చూపే ప్రారంభోపన్యాసం చేశారు. వివిధ సైన్స్ విభాగాల నుండి పి రవిశేఖర్, రాజేశ్వరి, రాజశేఖర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, నరసింహారావు, కల్పన, శాంతి లత, కల్పన రామచంద్ర పాల్గొన్నారు, ప్రతి పోటీకి నగదు బహుమతులు ప్రకటించబడ్డాయి మొదటి బహుమతి: ..5,000/రెండవ బహుమతి: ..3,000/మూడవ బహుమతి: ..2,000/జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా అధికారిక వేడుకల సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు. దాదాపు వివిధ కళాశాల నుండి 120 మంది విద్యార్థులు ఆసక్తితో వివిధ పోటీలలో పాల్గొన్నారు.

## ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి

బద్వేల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



వైద్య వృత్తి పవిత్రమైనదని, ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని వైద్యాధికారులు అన్నారు. బద్వేల్ పట్టణంలోని తొట్టిగారి పల్లెలో గురువారం వైద్య అధికారి జె వినయ్ కుమార్ అభినంద సభ, తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోటవీధి UPHC వైద్యాధికారి సౌమ్య మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలు వినయ్ కుమార్ వైద్యాధికారిగా మండలంలో మంచి పేరు తెచ్చుకున్నారు. కరోనా సమయంలో కష్టపడి పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. సురేంద్రనగర్ UPHC వైద్యాధికారి శ్రీనివాసులు, గాంధీనగర్ UPHC వైద్యాధికారి శరత్ చంద్ర మాట్లాడుతూ, వైద్యాధికారి వినయ్‌కుమార్ PHCకి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం వైద్య అధికారులు, మలేరియా సబ్ యూనిట్ అధికారులు నరసింహారెడ్డి, సుబ్బరాయుడు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య, సిహెచ్ఓ చంద్రావతి, TB సూపర్వైజర్ ప్రసాద్, సిహెచ్ ఓ మురళి, శంభు ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు జనార్దన్ రావు, శ్రీరాములు, కాసిం వైద్య సిబ్బందులు, వైద్య అధికారి వినయ్ కుమార్ చేసిన సేవలను కొనియాడుతూ, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## 50 శాతం రాయితీతో కవర్లు పంపిణి

సుండుపల్లె, పిబ్రవరి 26, ప్రభాతవార్త :

మండలంలో సాగు చేసిన మామిడి తోటలకు ఇప్పుడు ఉద్యాన శాఖ తరపున 50 శాతం సబ్సిడీతో మామిడికాయల కు కవర్లు సబ్సిడీ రూపంలో ఇస్తున్నామని ఉద్యానవన అధికారి వనిత తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కవర్లు కట్టడం వలన మామిడి కాయను తేనెమంచు పురుగు, తామర పురుగులు, మచ్చ తెగులు వీటి నుంచి రక్షించుకోవచ్చు .అదేవిధంగా నాణ్యమైన పండ్లను మనము తీసుకొని మార్కెటింగ్ చేసుకోవచ్చు, సుదూర ప్రాంతాలకు కూడా ఎక్స్పోర్ట్ చేసుకోవచ్చు. కాబట్టి మామిడి రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. సుండుపల్లి ఈడిగపల్లి నందు ఉన్న రైతు సేవా కేంద్రం లో ఈ.మామిడి కాయల కవర్లు అందుబాటులో ఉన్నాయి కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె తెలియజేసారు.

## పొగాకు,పాన్ మసాలా వలన క్యాన్సర్

సుండుపల్లె, పిబ్రవరి 26,ప్రభాతవార్త :



మండల పరిధిలోని రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లోనిదిన్నెల గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ శేఖర రెడ్డి తెలియజేసారు. 25 మందికి చికిత్స అందించారు. పొగాకు మరియు పాన్ మసాలా వాడడం వలన క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని ప్రజలకు అవగాహనా కల్పించాడు కావున మసాలా వాడారదనియు, తద్వారా నోటి కాన్సర్ మరియు గర్భశాయ కాన్సర్ మరియు రొమ్ము కాన్సర్ వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు పరీక్ష చేయించుకొని చికిత్స తీసుకోవాలని చెప్పారు. ప్రతి శుక్రవారం నీటి పాత్రలు శుభ్ర పరచుకోలనియు, అలా చేయడం వలన దోమలు పెరగవని జ్వరాలు రావని చెప్పారు. ఈ ప్రోగ్రాం నందు ఎంపిహెచ్ ఇఒ వీరనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ సుగుణ, సిహెచ్ఓ ప్రేమలత, సాల్మహాన్ ఎఎన్ఎం సౌజన్య మరియు ఆశాలు శ్యామల,జమున రాని పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు యువత ముందుకు రావాలి




బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

పట్టణంలో డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి పోరాడాలని డివైఎఫ్ఐ పిలుపునిచ్చింది. గురువారం స్థానిక నాగభూషణం డిగ్రీ, పీజీ కళాశాలలో డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బద్వేలు అర్బన్ సీఐ రామకృష్ణ, ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి, డాక్టర్ సుమన్ కోట మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకూడదని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసై విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, కుల వివక్ష పోరాట సమితి జిల్లా కార్యదర్శి బండి జకరయ్య, జిల్లా కార్యదర్శి కే నాగేంద్రబాబు మాట్లాడుతూ డ్రగ్స్ అంతం – డివైఎఫ్ఐ పంతం" అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, యాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ వ్యతిరేక పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్కే ఆదిల్, రూరల్ నాయకులు ముడమాల ఓబుల్ రెడ్డి, ఉప్పులూరు బాల గురయ్య, పట్టణ నాయకులు సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శనగల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అధికారి

తొండూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



మండలంలోని మల్లెల వద్ద శనగల కొనుగోలు కేంద్రంకు జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ ఆకస్మిక తనకి నిర్వహించారు రైతులకు కొనుగోలు విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు మరియు తొండూరులోని ప్రకృతి వ్యవసాయం సంబంధించి జీవ వనరుల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు మరియు రైతు సేవ సిబ్బందికి ఈ పంట నమోదు ఈకేవైసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు ఇందులో భాగంగా ముద్దనూరు ఏడిఏ రామ్మోహన్ రెడ్డి వ్యవసాయ సంచాలకులు ముద్దనూరు తొండూరు మండల వ్యవసాయ అధికారి రాజు, రామానుజన్ రెడ్డి, కృష్ణారెడ్డి వ్యవసాయ అధికారులు హాజరయ్యారు.

## పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సిద్ధవటం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల, పశువుల అభివృద్ధి కోసం చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణాల వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం ఉందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు అన్నారు. గురువారం సిద్ధవటం మండలం, మూలపల్లె గ్రామం నందు నూతనంగా నిర్మించిన నాలుగు గోకులం షెడ్లను అధికారులు మరియు పార్టీ నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం,పాడి పశువుల అభివృద్ధి కోసం రాయితీ కింద గోకులం షెడ్లను,పశుగ్రాసాన్ని కూడా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్,డాక్టర్ నాగూరి వీరభద్రుడు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, సింగల్ విండో అధ్యక్షులు, దారపునేని దశరథ రామానాయుడు, నిత్య పూజస్వామి దేవస్థానం చైర్మన్, జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రామచంద్ర,ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి,టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు నాగ మునిరెడ్డి,మాజీ జడ్పిటిసి చలమయ్య యాదవ్,సింగల్ విండో డైరెక్టర్,బాల్రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, జవహర్ భాష,మల్లు సంజీవరెడ్డి,మాజీ మండల కన్వీనర్,మామిడి సుబ్బారెడ్డి, నియోజవర్గ బీసీ నాయకులు,కాడే చెంచయ్య నాయుడు,మండల క్లస్టర్ ఇంచార్జ్,దారపునేని రాజా నాయుడు,మల్లు వెంకటసుబ్బారెడ్డి,సర్పంచి ప్రతినిధిభవనాసి ఓబులయ్య,వెంకటేష్, భాస్కర్ రెడ్డి,మండల కో కస్టర్,శంకర్ రెడ్డి, గాలి సుబ్బయ్య యాదవ్,నియోజవర్గ మహిళా నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ, సుబ్బారెడ్డి, నాగభూషణం నాయుడు, హరి, మామిడి రమణారెడ్డి, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కొట్టుకున్న యువకులు

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త.

మద్యం మత్తులో రెండు వర్గాలకు చెందిన యువకులు కొట్టుకున్నారు. ఈ సంఘటన బుధవారం రాత్రి మదనపల్లెలో జరిగింది. బాధితుల కథనం మేరకు.. చంద్రకాలనీకి చెందిన యువకులు సిటిఎం రోడ్డు, బాలాజీ నగర్ లో ఉండే యువకులు, నిరుగట్టువారిపల్లె రాజానగర్‌కు చెందిన నరేష్ స్నేహితులు. వీళ్ళు ముగ్గురు కలసి సీటీఎం రోడ్డు దేవత నగర్ వద్ద ఉన్న మద్యం షాపులో మద్యం తాగుతుండగా కురబలకోట మండలం, అంగళ్లుకు చెందిన యువకులుతో గొడవపడ్డారు. అక్కడున్న వారి సర్ది చెప్పడంతో అక్కడ నుంచి వెళ్లిపోయి, ఆరుగురితో కలిసి దారి కాచారు. అదే సమయంలో యువకులును చంద్రకాలనీలో వదిలి పెట్టేందుకు యువకులు బైకులో చంద్ర కాలనీకి వెళుతుండగా రాజరాజేశ్వరి గుడి వద్ద స్నేహితులతో కలిసి దారి కాచిన యువకులపై కర్రలతో విచక్షణా రహితంగా దాడి చేసి వెళ్లిపోయారు. స్థానికులు గమనించి బాధితులులను హుటా హుటిన స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందించారు. సమాచారం అందుకున్న తాలూకా సిఐ జిల్లా ఆస్పత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కార్మికుడు మృతి

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త.



చెట్టుపై నుంచి పడి ఒక కార్మికుడు మృతి చెందిన సంఘటన గురువారం కురబల కోట మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని ఎర్రబల్లి గ్రామం, సింగన్నగారిపల్లికి చెందిన పూజారి శ్రీనివాసులు కుమారుడు రామచంద్ర అలియాస్ చంద్రు (35) కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గురువారం రోజున రామచంద్ర చింతకాయలు కోయడానికి చింతచెట్టు ఎక్కాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి చెట్టుపై నుంచి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలైయి అక్కడికక్కడే మృతి చెందాడు. ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం మదనపల్లి ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

## ఎలక్ట్రీషియన్‌కు గాయాలు

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త.

విద్యుత్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి ఓ యువ ఎలక్ట్రీషియన్ తీవ్రంగా గాయపడిన ఘటన గురువారం ములకలచెరువు మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ములకలచెరువు మండలం, బురకాయలకోట గ్రామానికి చెందిన షేక్ షావల్లి (25) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. గురువారం అతను అదే మండలం మద్దూరువారిపల్లెలో ఉన్న ఒక ఇంటికి ఎలక్ట్రికల్ పనులు చేయడానికి వెళ్ళాడు. అక్కడ ప్రమాదవశాత్తు విద్యుత్ లైను తగిలి షాక్కు కు గురయ్యాడు. ఈ ప్రమాదంలో గాయపడిన అతని చికిత్స నిమిత్తం మదనపల్లి ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు తిరుపతికి రిఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రామాలయ భూమి పూజలో మండిపల్లి

చిన్నమండెం పిబ్రవరి 26 ప్రభాతవార్త;



మండలంలోని దిగువగొట్టివీడు కస్పానందు జరిగిన శ్రీశ్రీశ్రీ రామస్వామి నూతన ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో నియోజక వర్గ టీడీపీ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. లక్ష్మీ ప్రసాద్‌రెడ్డికి పురోహితులు వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఈ గుడిని అతి త్వరలో నిర్మాణం పూర్తి చేసి గ్రామస్తులు యొక్క వినియోగం కోసం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూగిరెడ్డప్ప, శివ ప్రసాద్ రాజు మరియు గ్రామ అధ్యక్షులు నాగేశ్వర్, నాయకులు భక్తులు హాజరయ్యారు.

## స్వచ్ఛ రథానికి సహకరిద్దాం

మైదుకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



మండల పరిషత్ కార్యాలయము నందు మైదుకూరు మరియు ఖాజీపేట స్వచ్ఛ రథంలను జెండా ఊపి ప్రారంబించిన శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని పంచాయతి గ్రామాలలోకి స్వచ్ఛ రథం వస్తుందని గ్రామ ప్రజలు స్వచ్ఛ రథానికి సహకరిద్దాం చెత్త నుండి సంపదను సృష్టిద్దాం. తడి చెత్త. పొడి చెత్త వేరు చేసిద్దాం స్వచ్ఛ ఆరోగ్య గ్రామం సాధిద్దాం అని పిలుపునిచ్చారు. మన గ్రామ ఇంటిలో వ్యర్థాల నుండి ఆరోగ్య సమస్యలు రాకుండా ఇంటిలో వచ్చు పొడి చెత్త మరియు ఇతర పాత వస్తువుల నుండి మీకు ఆదాయము సమకూరే లాగా మన గ్రామ పంచాయతీ ఒక వినూత కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వంలో స్వచ్ఛ రథం ప్రారంభించాం. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి శ్రీమతి మైథిలి,మండల తహసిల్దారు రాజసింహ నరేంద్ర, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.నాగేంద్ర బాబు,ఖాజీపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివిజ సంపతి,ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, మండల అధ్యక్షులు, భీముడు, సుబ్బారెడ్డి, ఉప్పుగుంటపల్లి కిషోర్, మిల్లు శీను,ఆర్. శ్రీనివాసులు, తిప్పిరెడ్డిపల్లి సర్పంచ్ బండి. నాగేంద్ర,చిగురుపాటి సుబ్బరాయుడు, అమర్నాథ్, భాస్కర్ రెడ్డి, సత్యం, మండల సర్పంచులు, యంపిటిసిలు మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత అడ్మిషన్లు

తంబళ్లపల్లె ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ః

మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో 25 ఉచిత అడ్మిషన్లు ప్రభుత్వం కల్పిస్తోందని ఎంఈఓలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026, 27కు ఒకటో తరగతి ఉచిత అడ్మిషన్లకు ఎంఆర్సి లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలోని ప్రైవేట్ స్కూళ్లలో ఈనెల 20వ తేదీ నుండి మార్చి నెల పదో తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్థానిక వార్డు సచివాలయంలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ అడ్మిషన్లకు అనాధలు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగులు, ఎస్సీ ఎస్టీ వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన మైనార్టీలు, బీసీలు, ఓసీలు అర్హులని తెలిపారు. ఇతర సందేహాలకు 18004258599 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. అడ్మిషన్ సమయంలో పుట్టిన తేదీ, వైకల్యం సర్టిఫికెట్, ఆదాయం, కులం సర్టిఫికెట్లుతో పాటు వినియోగంలో ఉన్న రెండు ఫోన్ నెంబర్లు అవసరమని ఎంపికైన అభ్యర్థులకు మెసేజ్లు వస్తాయని విలేకరులకు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో కుంటుపడిన అభివృద్ధి

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించకపోవడంతో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రొద్దుటూరు అభివృద్ధి కుంటుపడిందని కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష విమర్శించారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రొద్దుటూరులో చేపట్టిన కొన్ని అభివృద్ధి పనులకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రధానంగా 163 కోట్లతో ఎన్నో ఏళ్లుగా తుప్పుపట్టిపోయిన త్రాగునీటి పైపులైన్ కొత్తగా ఏర్పాటు చేసే ప్రాజెక్టును రద్దు చేయడం సరికాదన్నారు. తక్షణమే ఆ ప్రాజెక్టును పునరుద్ధరించేలా స్థానిక ఎమ్మెల్యే వరదరాజురెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 150 కోట్లతో ఐదు ప్రధాన కాలువల ఆధునీకరణ పనులను పునః ప్రారంభించి పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరచల చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రజల సమస్యలు మాత్రం మారకపోవడం బాధాకరమన్నారు. ప్రతి వార్డులో మంచినీటి సమస్య దారుణంగా ఉందని వెంటనే కొత్త పైప్ లైన్ ప్రాజెక్టును పునరుద్ధరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి పనులు పట్టణంలోని ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గళం వినిపించి తగిన నిధులు కేటాయించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ప్రజల ప్రాథమిక సంవత్సరాలు యువత ఉపాధి అవకాశాలు కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఇర్ఫాన్ భాష విజ్ఞప్తి చేశారు.

## కోదండ రామాలయంలో పారాయణం

ముద్దనూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొట్టాలపల్లె గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో 27వ తేదీ శుక్రవారం నుంచి మార్చి 5వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పులివెందుల భగవతా భక్త సమాజం ఆధ్వర్యంలో భగవద్గీతపై భగవతా పట్టణ శ్రావణమా, ఉదయం తెల్లవారుజామున 4 గంటలకు మేలుకొలుపు కార్యక్రమం అనంతరం ప్రతిరోజు భగవద్గీత పై ఉపన్యాసాలు ఉంటాయని వివరించారు. భగవద్గీత పై ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరూ ఈ ఉపన్యాసాలలో పాల్గొ నవచ్చునని గ్రామ పెద్దలు, ప్రజలు కోరారు.

## నాగదస్తగిరిరెడ్డి ప్యానెల్‌కే సంపూర్ణ మద్దతు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త:



ఈ నెల 3వ తేదీన జరిగే రెడ్ల సేవా సంఘం ఎన్నికలలో నాగదస్తగిరి ప్యానెల్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానని డాక్టర్ రామమునిరెడ్డి తెలిపారు. ఈ విషయమై స్థానిక కొవ్వూరు గ్రాండ్‌లో గురువారం ఆయన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెడ్ల సేవా సంఘం ఎన్నికలలో అధ్యక్షుడిగా తాను పోటీలో వున్నానని, కానీ ప్రస్తుతం వ్యక్తిగత కారణాల వల్ల పోటీ నుండి తప్పుకొని నాగదస్తగిరిరెడ్డికి ఆయన ప్యానెల్‌కు పూర్తి మద్దతు తెలుపుతున్నానని వివరించారు. ఈ ఎన్నికలలో 13 మంది సభ్యులకు గానూ 11 మంది ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా అధ్యక్షుని కోసం, కోశాధికారి కోసం పోటీ జరగనుంది. ఈ కార్యక్రమంలో రెడ్ల సేవా సంఘం సభ్యులు డాక్టర్ నాగదస్తగిరిరెడ్డి, శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, ఎల్.వి. రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం విజయవంతం

గాలివీడు, ఫిబ్రవరి 26(ప్రభాతవార్త):



మండలంలోని నూలివీడు పంచాయతీ శ్రీ సరస్వతి హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. కడప పట్టణానికి చెందిన విద్యాసాగర్ హాస్పిటల్ వైద్యులు రోగులకు వైద్యం అందించారు. ముఖ్యంగా మోకాళ్ల కీళ్లనొప్పులు ఉన్న వారికి ఉచితంగా ఎక్స్ రే తీసి సూచనలు సలహాలను అందజేశారు. దాదాపుగా 200 మందికి పైన ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు

నందలూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



మన దేశ ప్రధానమంత్రి మోడీ 131వ "మనసులో మాట "(మన్‌కిబాత్) కార్యక్రమమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మనసులో మాట కన్వీనర్ నాగోతు రమేష్ నాయుడు సూచనల మేరకు మండలంలోని నాగిరెడ్డిపల్లి జడ్పీ హై స్కూల్ నందు విద్యార్థి, విద్యార్థినులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఈ కార్యక్రమం వీక్షింపజేసి, పరీక్ష నిర్వహింపజేసి, తదుపరి బహుమతి ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, బిజెపి మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హిమగిరి యాదవ్, ఆదినారాయణ పాల్గొనడం జరిగినది.

## పన్నులు ఆన్లైన్లోనే చెల్లించాలి

పోరుమామిళ్ల రూరల్, ఫ్రిబ్రవరి 26 ప్రభాతవార్త:



పోరుమామిళ్ల ప్రజలు తమ ఆస్తులకు సంబంధించిన పన్నులను ఆన్లైన్లోనే చెల్లించాలని బద్వేల్ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వెంకట్ శేషయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని రంగసముద్రం,పోరుమామిళ్ల పంచాయతీలలో చేపట్టిన పన్ను వసూల్ ప్రత్యేక డ్రైవ్ ను పరిశీలించారు. పలుచోట్ల ప్రజలకు పన్నులు కట్టడం పంచాయతీ అభివృద్ధి తదితరాలను వివరించారు. వారితో తమ సెల్ ఫోన్లలో పన్ను ఎలా కట్టాలో తెలియచెప్పే పంచాయతీకి జమ చేయించారు. ఆస్తులకు సంబంధించిన పనులతో పాటు నీటి కొళాయి, ట్రేడ్ లైసెన్స్ పన్నులను కూడా అందరూ చెల్లించాలని సూచించారు. పంచాయతీరాజ్ కమిషనర్ నూరు శాతం పన్ను వసూలు లక్ష్యంగా పెట్టారని సిబ్బందితో పాటు పంచాయతీ అభివృద్ధి అధికారులు దీనికోసం కృషి చేయాలని సూచించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా ప్రభుత్వం సహాయత్తమ అయ్యే అవకాశం, అందులో పోటీ చేయాలంటే పన్ను బకాయిలు ఉండరాదని చెప్పారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పన్నులను చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా జేఏసీ చైర్మన్‌గా బి.శ్రీనివాసులు

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



జిల్లా జేఏసీ చైర్మన్‌గా కడప జిల్లా ఏపీ ఎన్జీ జివోస్ జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు నియామకమయ్యారు. గురువారం కడప ఎన్‌జీజిఓ హోమ్ నందు జేఏసీ ఏర్పాటు చేస్తారు. ఈ సందర్భంగా కడప జిల్లా జేఏసీ చైర్మన్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ కార్యక్రమమునకు అన్ని సంఘాల జిల్లా నాయకులు కలిసి జేఏసీగా ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు, సిటీ ఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## 28న జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

సర్ సివి రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని సైన్స్ క్లబ్ ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ వంశీకృష్ణ, జనరల్ సెక్రటరి అల్లాబకష్, జిల్లా కన్వీనర్ విజయ మోహన్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 930 గంటలకు ప్రారంభ సమావేశం, ప్రతిభా పరీక్ష నిర్వహణ, మధ్యాహ్నం 230కు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా చాపాడు ఎంఈఓ 2 వంశీకృష్ణ, డిఈఓ షంషోద్దిన్, ప్రొద్దుటూరు ఉపవిద్యాశాఖాధికారి మీనాక్షి, కడప ఉపవిద్యాశాఖాధికారి రాజ గోపాల్‌రెడ్డి, ముఖ్య అతిథులుగా వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ హరినారాయణ, ప్రొద్దుటూరు ఎంఈఓలు సావిత్రమ్మ, శోభారాణి పాల్గొంటారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు.

## మాదిగ వాడపై చిన్న చూపు తగదు

### తక్షణమే అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని మోడంపల్లి మాదిగ వాడ పై అగ్రవర్ణాలు మరియు కొంతమంది చిన్నచూపు చూస్తున్నారని అలాంటి వారిపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న 16 వ వార్డు మోడంపల్లి మాదిగవాడలో ఎన్నో సంవత్సరాలుగా పారిశుద్ధం సరిగా లేకపోవడం వల్ల మురుగు నీరు వీధుల గుండా ప్రవహిస్తుంది అని తెలిపారు. వాడలో అందరూ మాదిగ కులస్థులు ఉండటం వల్ల సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సోమవారం కడప కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ ద్వారా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని వివరించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కొత్తపల్లి యల్లయ్య, నాగేశ్వర రావు, పూజారి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి ఒకరోజు సేవా టికెట్ల ఆదాయం జమ

రాయచోటి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

శ్రీ భద్రకాళి శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ఈనెల 25 వ తేది న స్వామి వారి సేవ టికెట్ల వల్ల వచ్చిన ఆదాయం మొత్తం రూ.40,910/లు ను ఈనెల 26వ తారీఖున రాయచోటి పట్టణంలోని స్టేట్ బ్యాంకు జనరల్ అకౌంట్లో జమ చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.వి. రమణారెడ్డి తెలిపారు.

## విద్యార్థులారా..విజయోస్తు ఫేర్వెల్ డే ఫంక్షన్




తొండూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:
మార్చిలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులతో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తొండూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వి సుబ్బారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తొండూరు మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ పరీక్షలు బాగా రాసి అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు . ఉపాధ్యాయులు తమ ప్రసంగంలో విద్యార్థుల పరీక్షల్లో పాటించవలసిన నియమాలు, విధానాల గురించి తగిన సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం జరిగిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి .సినిమా పాటలకు, భక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు బాగా ఆకట్టుకున్నాయి.

## శాంతి సౌభ్రాత్రుత్వాలకు ప్రతీక యల్లమ్మ తల్లి

సుండుపల్లి, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :
చెన్నంశెట్టిపల్లి లో వెలసిన యల్లమ్మ తల్లి తిరుణాల సందర్భంగా తెదేపా సుండుపల్లె మండల అధ్యక్షులు చిప్పిడి రమేష్ నాయుడు ఆలయానికి విచ్చేసి ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌నాయుడు గ్రామ ప్రజల



శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి కోసం దేవిని ప్రార్థించారు. తిరుణాల సందర్భంగా ఆలయం విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రైతులకు కనీస మద్దతు ధరతో భరోసా



పులివెందుల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :
రైతులను దళారుల బారిన పడకుండా కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు ధరపై పంటల కొనుగోలు చేపడుతున్నా యని ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి అన్నారు. గురువారం పులివెందుల మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో ధరలు తక్కువగా ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు రైతుల నుంచి పంటలను నేరుగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. సెనగల కనీస మద్దతు ధర 5,875 రూపాయలు ఉండగా, ప్రస్తుత మార్కెట్ ధర 5,300–5,400 రూపాయల మధ్య ఉన్నప్పటికీ ఎంఎస్పీ ప్రకారం కొనుగోలు జరుగుతోందన్నారు. మినుముల ఎంఎస్పీ సుమారు 7,800 రూపాయలు ఉండగా, కందులు, పెసర్లు (గ్రీన్ గ్రామ్) వంటి పప్పుధాన్యాల కొనుగోలు కూడా మద్దతు ధరపై కొనసాగుతోందని వివరించారు. రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. కడప జిల్లాలో సుమారు 20 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో లక్షల ఎకరాల్లో పప్పుధాన్యాలు సాగు చేసిన రైతులు ఈ సదుపాయాన్ని పూర్తిగా ఉపయోగించుకో వాలని కోరారు.రైతులు ఎలాంటి సందేహం లేకుండా ప్రభుత్వ మద్దతు ధర పథకాన్ని వినియోగించి తమ పంటలను అమ్ముకోవా లని వంగల శశిభూషణ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఆలయాల నిర్మాణాలకు ఆరు కోట్ల నిధులు మంజూరు



గాలివీడు, ఫిబ్రవరి 26(ప్రభాతవార్త):
రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ రకాల ఆలయాల నిర్మాణాలకు ఆరు కోట్ల 50 లక్షల నిదులు మంజూరైనట్లు రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మడలంలోని గుండ్లచెరువు కస్బా, సీసీ పల్లి పంచాయతీ కమలామ్రిలో రూ.80 లక్షల నిదులతో ఏర్పాటు చేయనున్న రాములోరి గుడి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని మాసాపేటలోని యశోద కృష్ణాలయానికి రూ.80 లక్షలు, సంబేపల్లి మండలంలోని పెద్దబిడికిలో కోదండరామ టెంపుల్‌కు రూ.45 లక్షలు, నడిమిరాజుపల్లి రాములవారి దేవాలయానికి రూ.40 లక్షలు, రాయచోటి రూరల్ మండలంలోని సిబ్యాలలోని అనుంపల్లిలో రాములవారి టెంపుల్‌కు రూ.74 లక్షలు, భోగ్యంపల్లెలు రామ టెంపుల్‌కు రూ.32 లక్షలు, రామాపురం మండలంలోని ముసలిరెడ్డిగారిపల్లెలో రామాలయ నిర్మాణానికి రూ.32 లక్షలు, దూదేకులపల్లి రామస్వామి టెంపుల్‌కు రూ.28 లక్షలు, పెమ్మాడపల్లిలోని రాముల టెంపుల్‌కు రూ.25 లక్షలు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఇవే కాక వివిధ మండలాల్లోని ఇతర గ్రామాలలో కూడా వివిద రకాల ఆలయాల నిర్మాణాలు మరికొన్ని నిదులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఈ ఆలయాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి ప్రజలు పూజలు చేసుకోవడానికి అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బురుజుపల్లెలో నూతన విగ్రహప్రతిష్ట

రామసముద్రం పిబ్రవరి 26 ప్రభాతవార్త
మండలంలోని కాప్పల్లె గ్రామ పంచాయతీ బురుజుపల్లె గ్రామంలో శ్రీ కోదండరామ స్వామి పరివార నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనిల్ స్వామి ఆగమ పండితులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారికి ముందుగా మంగళవారం ఉదయం గోపూజ, ఆలయ ప్రవేశం, గంగపూజ, శ్రీవరసిద్ధి వినాయక పూజ, శుద్ధి పుణ్యాహవాచనము, కంకణ పూజ, పంచ్యగవ్యప్రాశన, అంకురార్పణ, వాస్తురక్షోగ్న కరణము, మరియు హోమం,వాస్తుబలి, జలాదివాసము, క్షీరాధివాసము, ఋత్విక్ వరణము, మంత్రపుష్పం మహా మంగళహారతి ఘనంగా నిర్వహించడం జరిగింది. గురువారం పాల్గుణ శుద్ధ దశమి శుభ వృషభ లగ్నమందు గణపతిపూజ, కళశారాధన, ప్రాణప్రతిష్ట నేత్రోన్మీ లనం, కళాహోమం, మహా పూర్ణాహుతి, కుంభా భిషేఖము, పంచామృతాభిషేకము, స్వామి వారికి అలంకారం చేసి అనంతరం అంగరంగ వైభవంగా శ్రీ కోదండరామ సీత కళ్యాణం నిర్వహించారు.భక్తులకు స్వామివార్లను దర్శనం కల్పించి తీర్థప్రసాధాలు అందజేశారు.బురుజు పల్లె శ్రీకోదండరామాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఆధ్వర్యంలో అన్న దానం నిర్వహించడం జరిగింది.



# సాంప్రదాయాల నడుమ సత్య బండ చేరిన దేవర ఎద్దు

చౌడేపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త
సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండకు దేవర ఎద్దు ప్రక్రియ ముగించుకున్నారు ఎట్టకేలకు దేవర ఎద్దును బండపైకి తెచ్చి సాంప్రదాయాల నడుమ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు మండలంలోని వెంగళపల్లి పంచాయతీ సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ప్రసన్న ఆంజనేయస్వామి లకు మూడు దేవర ఎద్దులు ఉన్నాయి ఇటీవల కాగతి దేవర ఎద్దు మృతి చెందింది దీంతో రాజనాల పండుగ దేవరెద్దును ఎంపిక చేసే ప్రక్రియను ప్రారంభించారు సాధారణంగా దేవర ఎద్దు కోసం సాంప్రదాయాల నడుమ పొంగళ్ళు ఉంచుతారు స్వామివార్లకు అప్పగించే దేవర ఎద్దును వదిలేందుకై చుట్టుప్రక్కల నుంచి పలు గ్రామస్తులు ఆవు దూడలతో వచ్చారు ఆవు దూడ ఒకే పొంగలి వద్దకు వచ్చి ఏదైతే తింటుందో అందులోని దూడను దేవరదుగా పరిగణిస్తారు ఈ ప్రక్రియ దాదాపు మూడు నాలుగు గంటలపాటు నిర్వహించారు చివరకు మోట్లపల్లికి చెందిన రెడ్డివారి కృష్ణప్పకు చెందిన ఆవు దూడ పొంగలి తిన్నాయి దేవుడు వాటిని ఒప్పుకున్నట్లుగా సంకేతాలు రావడంతో ఆనందోత్సాహాల నడుమ దేవర ఎద్దును బండపైకి తీసుకొచ్చి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ తంతును చూసేందుకు చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో ఆ ప్రాంతం ప్రాచీన కాలం నుంచి వస్తున్న దేవరెద్దు ఎంపికను దేవుడే నిర్ణయించినట్లుగా ఈ ప్రాంతవాసులు తెలుపుతున్నారు ఆ దేవర ఎద్దు పంట పొలాల్లో తిరిగితే వారికి పంట దిగుబడి బాగా వస్తుందని ఇక్కడి రైతుల నమ్మకం.



## పంచాయతీలను సందర్శించిన అధికారిని



రామసముద్రం,ఫిబ్రవరి26 ప్రభాతవార్త
రామసముద్రం మండలంలో గురువారం జిల్లా పంచాయతీ అధికారిని రాధమ్మ డిప్యూటీ ఎంపీడీవో గఫూర్‌తో కలిసి పలు గ్రామపంచాయతీలను సందర్శించారు. ఈ సందర్భంగా కేసిపల్లి, రామసముద్రం స్వర్ణ గ్రామ కార్యాలయాలను తనిఖీ చేసి, ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే మూగవాడిలో ఇంటింటా చెత్త సేకరణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం చొక్కాండ్లపల్లెలో స్వచ్ఛ రథం యొక్క ఉపయోగాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అభివృద్ధికారులు మారప్ప విష్ణు,భానుమూర్తి, మునిస్వామి నాయక్ లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జిల్లా కలెక్టర్, మేయర్‌లను కలిసిన కమిషనర్

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం కడప నగరపాలక సంస్థ సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.)గా బాధ్యతలు కూచిపూడి రాకేష్ చంద్రం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్.చెరుకూరి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. అనంతరం కడప నగర పాలక సంస్థ లోని మేయర్ చాంబర్ నందు నగర మేయర్ సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



## నాసో పరీక్షలో భాష్యం విద్యార్థుల ప్రతిభా

పులివెందుల, ఫిబ్రవరి 26 , ప్రభాతవార్త :
ఇటీవల నిర్వహించిన నాసో (ఎన్ఏఎస్ఓ) పరీక్షల్లో పులివెందులలోని భాష్యం పాఠశాల విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచి మరోసారి తమ ప్రతిష్ఠను చాటుకున్నారు. రెండో తరగతి చదువుతున్న మెహరీన్ అంజు రాష్ట్ర స్థాయిలో 98వ ర్యాంకు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభ కనబరిచిన మెహరీన్ అంజు కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సమర్థమైన మార్గదర్శనం ఈ విజయానికి బలంగా నిలిచాయి. విద్యతో పాటు ఆత్మవిశ్వాసం ఉంటే విద్యార్థులు ఏ స్థాయికైనా చేరగలరని ఆమె విజయం మరోసారి నిరూపించింది. అదేవిధంగా ఈ పరీక్షలో మరో 11 మంది విద్యార్థులు రెండో దశకు అర్హత సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచింది. విద్యార్థుల సాధనపై భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ షాహీన్, హెడ్‌మిస్ట్రెస్ శ్రీలక్ష్మి, కడప జోనల్ ఇన్‌చార్జ్ ఉమాదేవి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంతో పాఠశాల వాతావరణం ఆనందోత్సాహలతో నిండిపోయింది.



## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కంచి పీఠాధిపతి

పీలేరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :
స్థానిక కడప మార్గంలోని వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి సందర్శించారు. కడప జిల్లా వేంపల్లె నుంచి చెన్నై వెళతున్న స్వామి పీలేరు పట్టణంలోని భక్తులు, ఆర్యవైశ్య సంఘ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఆలయాన్ని సందర్శించారు. ఆయనకు ఆలయ ధర్మకర్త సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో స్థానికులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలోని వేంకటేశ్వర స్వామిని పీఠాధిపతి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు కాసేపు ఉపదేశం చేశారు. హిందూ ధర్మ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యులు కావాలని ఉపదేశించారు. పీలేరు పట్టణం నెహ్రూబజారులోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి ముహూర్తం కోసం ఆర్యవైశ్య సంఘ సభ్యులు విజ్ఞప్తి చేయగా తనను వ్యక్తిగతంగా చెన్నైలో కలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీరాములు రెడ్డి, గంగిరెడ్డి, ఆర్యవైశ్య సంఘ సభ్యులు బలసా వేణు, రాచపల్లె శ్రీనివాసులు, గంగమ్మ గుడి చైర్మన్ రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని వెలుపలికి వస్తున్న కంచి పీఠాధిపతి

## బుద్దినికొండ పరిరక్షణ కోసం ఛలో ఢిల్లీ

మదనపల్లె, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :
బుద్దినికొండ పరిరక్షణ కోసం మార్చి 10న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు రాష్ట్ర తెలంగాణ ఉమ్మడి కమిటి ప్రధాన కార్యదర్శి భంతే సద్దారక్కిత పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఓ ప్రైవేటు భవనంలో బౌద్ధ సంకల్ప ప్రతినిధులతో ఆయన సమావేశమై భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్‌తో కలసి చలో డిల్లి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూ అన్నమయ్య జిల్లా మదనపల్లె బుద్దినికొండలో కొంతమంది దుండగులు బుద్దిని విగ్రహాలను ధ్వంసం చేసినా ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. బుద్దిని విగ్రహాలు విద్వంసం, బౌద్దులపై వేదింపులు, బుద్దిని కొండపై నిషేదాలను ఖండించారు. ఢిల్లీ వేదికగా చేపట్టే నిరసన కార్యక్రమాలకు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్, రెడ్డిప్రసాద్, రెడ్డప్ప, జీవి.రమణ, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## చెవిలో పూలతో రిలే నిరాహారదీక్షలు



నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మదనపల్లె, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:
సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం చెవిలో పూలుపెట్టుకొని వినూత్న తరహాలో నిరసనలు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మూడు రోజులుగా ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద రిలేనిరాహారదీక్షలు చేసినా ప్రభుత్వం స్పందించకపోవడంతో అంగన్‌వాడీవర్కర్లు, హెల్పర్లు, సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ పీడి కార్యాలయం వద్ద చెవిలో పూలుపెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి రాజేశ్వరీ, అధ్యక్షురాలు మదురవాణిలు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పదవీవిరణ పొందినవారికి రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాడ్యువేట్ మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్‌వాడీలకు వర్తింప చేయాలన్నారు. గతంలో తమ సమ్మెకు మద్దతు ఇచ్చిన ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారంలోకి వచ్చి రెండేళ్ళు అవుతున్నా ఇంతవరకు ఒక్క హామీకూడా నెరవేర్చలేదన్నారు. మా ఆవేదన గుర్తించి పరిష్కరించాలన్నారు. మార్చి 2న చలో విజయవాడ పేరిట మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి గంగాదేవి, సభ్యులు శ్యామల, విజయలక్ష్మి, భాగ్యమ్మలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ విరూపాక్షమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట

సదుం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త
మండల పరిధిలోని నడిగడ్డ మతుకువారిపల్లె గ్రామం వద్ద శ్రీశ్రీశ్రీ విరూపాక్షమ్మ దేవి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభమైనవి ఇందులో భాగంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 25న ఉదయం గంగపూజ ,అమ్మవారి పంచగవ్య, పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం రాత్రి అమ్మవారి విగ్రహాన్ని గ్రామపంచాయతీ లోని అన్ని గ్రామాల్లో ట్రాక్టర్‌లో పెట్టి ఊరేగించారు. సాయంత్రం పూర్ణకుంభం, గోపూజ, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, వివిధ రకాల హోమాలు నిర్వహించారు. అదేవిధంగా గురువారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన, సకల దేవతా కలసారాధన, సకల దేవత హోమం, సాయంకాలం దుర్గా హోమం, దేవతా శయన దివాసం జరిపించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా డీఎస్‌ఈశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఎం మల్లికార్జున్రెడ్డి ,డి లోకేష్ రెడ్డి, డి సురేందర్ రెడ్డి, డి మహేష్ రెడ్డిలు కాగా అర్చకులు మహేష్ శాస్త్రి ప్రశాంత్ శాస్త్రి యశ్వంత్ శాశ్వత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.



## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల్లో విద్యార్థుల సందడి

### - పర్యావరణ హిత సాగుపై అవగాహన

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:
పెండ్లిమర్రి మండలం చిన్నదాసరిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను కేంద్రీయ విద్యాలయం పాఠశాలకు చెందిన సుమారు 230 మంది విద్యార్థులు సందర్శించారు. ఈ క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతతో పాటు పర్యావరణ హిత వ్యవసాయ విధానాలపై ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి.ప్రవీణ్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం అవసరం, రసాయన ఎరువులు మంరియు పురుగు మందుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, భూమి ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, జీవ వైవిద్య పరిరక్షణ వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. క్షేత్ర సందర్శనలో భాగంగా విద్యార్థులు మిశ్ర పంటలు, అరటి తోటలు, పూల మరియు పండ్ల తోటల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న పంటలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ ఇన్‌పుట్ వినియోగం ద్వారా పంటల పెరుగుదల, నేల సారాన్ని పెంపొందించే విధానాలు, జీవ ఆధారిత కీటక నియంత్రణ పద్ధతులపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు, కేంద్రీయ విద్యాలయ బోధనా సిబ్బంది, విద్యార్థులు, మరియు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.



## శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం



బద్వేలు అర్బన్ , ఫిబ్రవరి 26, ప్రభాతవార్త
నియోజకవర్గంలోని పోరుమామిళ్లలో శనగల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ ప్రారంభించారు. రైతుల వద్ద నుంచి నేరుగా మద్దతు ధరతో శనగ పంటను కొనుగోలు చేయడం లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ నారిశెట్టి సుప్రజ, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రితేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు మేలు జరిగే విధంగా శనగలను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రైతులు దళారుల బారిన పడకుండా నేరుగా కేంద్రానికి పంట తీసుకురావాలని సూచించారూ దళారీ వ్యవస్థ లేకుండా రైతుల వద్ద నుంచి నేరుగా శనగ పంట కొనుగోలు చేసి ప్రభుత్వం మద్దతు ధర చెల్లించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఒంగోలు శశిభూషణ్ రెడ్డి, ఏపీ రోడ్ డైరెక్టర్ సాధనకారి రంతు, బద్వేల్ మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధర్మశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్, డైరెక్టర్ చిన్ని సుబ్బారావు, కుప్పయ్య, అన్నపురెడ్డి కళావతి, కొలిశెట్టి నాగరాజు, బీజేపీ రూరల్ అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ కుంభాభిషేకం



వేంపల్లె ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త)
మండలంలోని నందిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ నందీశ్వరాలయ నూతన విగ్రహ ప్రతిష్ఠ (శ్రీ పార్వతీ దేవి సమేత మహా నందీశ్వర స్వామి వారి), కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించామని ఆలయ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రతిష్ఠాచార్యులు కనుమళ్ళ సత్యనారాయణ శర్మ నేతృత్వంలో గణపతి పూజ, యాగశాల ప్రవేశం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ప్రతిష్ఠాచార్యులు సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ గురువారం (4వ రోజు) కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారి స్వహస్తములతో శ్రీ విజయ గణపతి, సుబ్రమణ్య స్వామి, కాలభైరవ, నవగ్రహ, శ్రీ నందీశ్వర మరియు ధ్వజ సాహిత శ్రీ పార్వతీ దేవి సమేత మహా నందీశ్వర స్వామివార్ల నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవ పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్ఛారణతో శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 100 శాతం అక్షరాస్యత లక్ష్యం



బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త
బద్వేల్ పురపాలక కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస అక్షరాంధ్ర కార్యక్రమం భాగంగా వాలంటీర్లతో మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి గురువారం సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ పట్టణంలో 15 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి అక్షరాస్యత అందించడంతో పాటు 100 శాతం అక్షరాస్యత సాధించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కమిషనర్ ఉల్లాస్–అక్షరాంధ్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. చదవడం, వ్రాయడం తెలియని పెద్దలను గుర్తించి వారికి ప్రాథమిక విద్య అందించడం ద్వారా నిరక్షరాస్యత నిర్మూలన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. అక్షరాస్యతపై అవగాహన పెంపొందించే క్రమంలో లబ్ధిదారులకు పెన్‌లు పంపిణీ చేశారు. పట్టణ ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించి బద్వేల్‌ను పూర్తి అక్షరాస్య పట్టణంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ హరినాథ్, సీఎంఎం కళ్యాణ్‌బాబు, సీవోలు, ఆర్పీలు, అక్షరాంధ్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పీడీ ఆకస్మికంగా తనిఖీ



తోటలను పరిశీలిస్తున్న పిడి వెంకటరత్నం

కె.వి పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:
మండలంలోని గ్యారంపల్లి పంచాయతీ పరిధిలోని కురవపల్లి గ్రామం సమీపంలో టీ. వెంకటరమణ సాగు చేస్తున్న హార్టికల్చర్ తోటలను ఉపాధి హామీ పీడీ వెంకటరత్నం పరిశీలించారు. తోటల పెంపకం, మొక్కల పెరుగుదల, నీటి సదుపాయాలపై ఆయన వివరాలు తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులు రైతులకు ఆదాయవృద్ధికి దోహదపడాలని సూచించారు. పనుల నాణ్యతను మెరుగుపరచి, లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. స్థానిక సిబ్బంది, రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పతనమైన కేపీ ఉల్లి ధరలు... రైతుల్లో ఆందోళన..

దువ్వూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:
మండలంలో ఖరీఫ్ సీజన్ లో సాగుచేసిన కేపీ ఉల్లి ధరలు పూర్తిగా పతనమయ్యాయి. దీంతో కేపీ ఉల్లి సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే... ఖరీఫ్ లో సాగు తీసిన కేపి ఉల్లి పంట దిగుబడులు గత నెల రోజులుగా వస్తున్నాయి. జనవరి సంక్రాంతి పండుగ రోజున క్వింటాలుకు 13 వేల రూపాయలు పలికిన ఉల్లి ధరలు ప్రస్తుతం పతనావస్థకు చేరి క్వింటాలు 2వేలకు చేరినట్లు రైతులు వాపోతున్నారు. ముందుగా 13 వేలకు అమ్మగా రోజురోజుకు దిగజారి పోయాయి. 13 వేల నుండి ఫిబ్రవరి మొదటి వారంలో 8వేలు ఉండగా ఫిబ్రవరి చివరికి వచ్చేసరికి 2వేల నుండి 2300 రూపాయల వరకు పలుకుతున్నాయి. గురువారం దువ్వూరు మండలంలోని చిన్న సింగన పల్లె, బాలాయపల్లె, నీలాపురం గ్రామాల్లో క్వింటాలుకు 2,300 రూపాయలు చొప్పున కొనుగోలు చేశారు. ఎకరా కేపీ ఉల్లి పంట సాగు చేయాలంటే కనీసం పెట్టుబడి ఖర్చు 80వేల రూపాయలు అవుతాయని అన్నారు. ప్రస్తుతం దిగుబడి కూడా అందంత మాత్రంగానే ఉంది. ఎకరాకు 10 నుండి 15 క్వింటాళ్ల మాత్రమే దిగుబడి వస్తుందని వచ్చిన దిగుబడి ప్రస్తుతం పంట కోసేందుకు కూడా సరిపోవడం లేదని రైతులు వాపోయారు. మార్కెట్ పరిస్థితులు ఏమిటో తెలియదు కానీ 14 వేల నుండి 2వేల రూపాయలకు పడిపోవడం విచిత్రంగా ఉందని రైతులు తెలుపుతున్నారు. అది క్వింటాలుకు 100 కేజీల చొప్పున కేపీ ఉల్లి గడ్డలను తీసుకోవాల్సి ఉండగా వ్యాపారస్తులు తూకాల్లో కూడా దోపిడీ చేస్తున్నారని క్వింటాల్ బదులు 125 కేజీలకు తీసుకొని ధర చెల్లిస్తున్నారన్నారు. రాయి ఇచ్చే డబ్బులు కూడా వెంటనే ఇవ్వకుండా నెల, రెండు నెలల తర్వాత ఇస్తున్నారని తెలిపారు. కేపీ ఉల్లికి సరైన మార్కెట్ సౌకర్యం లేకపోవడంతోనే ఈ ప్రాంత ఉల్లి రైతులు ప్రతి ఏడాది నష్టపోతున్నారు. ప్రభుత్వం, ఉద్యానవన శాఖ అధికారులు పరిశీలించి కేపీ ఉల్లికి మార్కెట్ సౌకర్యాలు కల్పిస్తే మైదుకూరు, దువ్వూరు కేపీ ఉల్లి పంట రైతులకు మేలు జరుగుతుందని చెప్పవచ్చు.

